# పాకిస్తాన్ హై కమిషనర్ కు డెమార్చే జారీ చేసిన MEA

ఏప్రిల్ 10, 2017

ఈ రోజు ఉదయం, విదేశాంగ కార్యదర్శి పాకిస్తాన్ హై కమిషనర్ Mr అబ్దుల్ బాసిత్ ను పిలిపించి ఈ క్రింది డెమార్చే ను అందచేశారు:

1. ఒక పాకిస్తానీ మిలిటరీ కోర్ట్ మార్షల్ ఉరి శిక్ష విధించిన భారతీయ నాగరికుడు, శ్రీ కుల్భూషన్ జాదవ్, గురించిన ISPR ప్రెస్ విడుదలను మేము చూసాము.
2. శ్రీ జాదవ్ గత సంవత్సరం ఇరాన్ లో కిడ్నాప్ చేయబడ్డారు మరియు పాకిస్తాన్ లో ఆ తరువాతి అతని ఉనికి పై నమ్మదగ్గ వివరణ ఇవ్వబడలేదు. అతని కొరకు భారత ప్రభుత్వం, ఇస్లామాబాద్ లోని తమ హై కమిషన్ ద్వారా, అంతర్జాతీయ చట్టం అనుమతించిన విధంగా, కంసులర్ ఆక్సెస్ అనేక సార్లు కోరింది. 25 మార్చ్ 2016 నుండి 31 మార్చ్ 2017 వరకు ఈ విధమైన కోరిక 13 సార్లు చేయబడింది. పాకిస్తాన్ అధికారులు దీనికి అనుమతి ఇవ్వలేదు.
3. అతనికి వ్యతిరేకంగా నమ్మదగిన సాక్ష్యాలు లేకపోవటంవలన, శ్రీ జాదవ్ పై తీర్పుకు దారి తీసిన న్యాయ పరమైన విధానాలన్నీ అబద్ధమే. కనీసం శ్రీ జాదవ్ ను విచారణకు తీసుకువస్తున్నారన్న విషయాన్ని హై కమిషన్ కు తెలపకపోవడం గమనార్హం. సరైన సాక్ష్యాధారాల విషయంలో కొంతమంది ఉన్నతస్థాయి పాకిస్తాన్ వ్యక్తులు కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్తితులలో, పై చెప్పబడిన విచారణలో తన తరఫు పోరాడేందుకు డిఫెండింగ్ ఆఫీసర్ ను శ్రీ జాదవ్ కు ఇచ్చారని ISPR విడుదల చేసిన ప్రకటన పూర్తిగా అనాధారము.
4. న్యాయం మరియు చట్టం యొక్క కనీసమైన ప్రామాణిక విధానాలను పాటించకుండా ఒక భారతీయ నాగరికుడిపై విధించిన ఈ శిక్ష ఒక వేళ అమలు జరపబడితే, భారత ప్రభుత్వం మరియు ప్రజలు ఇది ఒక ప్రణాళిక ప్రకారం జరిపిన హత్యగా భావిస్తారు.

న్యూ ఢిల్లీ

ఏప్రిల్ 10, 2017